# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





### ❖ భూ రికార్డులు తారుమారైతయ్..



భైంసా టౌన్, నవంబర్ 28 : ధరణి వచ్చినంకనే రైతుల భూ రికార్డుల సమస్యలు తీరినయ్. ఆన్‌లైన్‌లో మా భూములు భద్రంగా ఉన్నయ్. ఆఫీస్‌లో పని ఇబ్బంది లేకుండా సులభంగా అయితాంది. ధరణితోనే రైతులకు రైతుబంధు, సంక్షేమ పథకాల అంతుదాయ. రైతులందరూ సంతోషంగా ఉన్నరు. ఇలాంటి ధరణి తీసేస్తమని కాంగ్రెసోళ్లు చెబుతాండ్రు. ఒకవేళ తీసేసి మునపటి పాత రెవెన్యూ విధానం తెస్తే మళ్లా రైతులకు తిప్పలు తప్పవు. భూ రికార్డులు తారుమరయ్యే ప్రమాదం ఉంది. ప్రశాంతంగా న్న గ్రామాల్లో మళ్లా రైతుల నడుమ కొట్లాటలు జరుగుతయ్. చిన్న తప్పు సిచేసేందుకు రెవెన్యూ ఆఫీసుల చుట్టు తిరుగుడైతది. దళారులు పుట్టుకొస్తరు. వాళ్లదే రాజ్యం అయితది. రైతులను ఆగం చేత్తరు అన్ని విధాల రైతులకు మేలు చేస్తున్న ధరణి కొనసాగాలంటే సీఎం కేసీఆర్ సారే మళ్లా రావాలె.

**- ప్రశాంత్, దేగాం, భైంసా.**

### ❖ ధరణి బాగుంది..



కుంటాల, నవంబర్ 28 : అధికార దాహంతో కాంగ్రెసోళ్లు ఎట్లబడితె అట్లా మాట్లాడుతున్నరు. ధరణి తీసేసి మరేదో పెడ్తమంటున్రు. వాళ్ల కుట్రమంత్తం ఏజెంట్లను పెంచి పోషించేందుకే. ధరణి వచ్చినంక భూములకు భద్రత పెరిగింది. ఎవరి రికార్డులనూ మార్చి వేయరాదు. లేకపోతే డబ్బులు తీసుకొని మాకు తెలియకుండానే బదలాయింపులు జరిగేవి. మళ్లా పట్వారీల వ్యవస్థ వస్తే ఇబ్బందులు వస్తయ్. ధరణితో పూర్తిగా భూములపై మాకు సర్వహక్కులు ఉంటాయి. ఎవరు చెప్పినా ధరణిని మార్చొద్దు దయచేసి.

**- జక్కుల సతీశ్, యువరైతు, కుంటాల**

### ❖ రైతుల గతేం గావాలే..



కుభీర్, నవంబర్ 28 : యాభై అరవై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కనాడూ రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఇయ్యాల కేసీఆర్ పుణ్యమా అని 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, బీమాతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభిస్తున్నది. మూడు గంటల కరెంట్ ఇస్తమంటున్న కాంగ్రెస్ వచ్చేది కాదు, సచ్చేది కాదు. అది రానే రాదు రాక ముందే గిట్ల మాట్లాడుతున్నరంటే రైతుల గతేంకావాలే.

**- ఎన్ శంకర్, పార్డి(కె), రైతు**

### ❖ ఎవుసం బంద్ చేసుకోవాలె..

భైంసా టౌన్, నవంబర్ 28 : కాంగ్రెస్ నాయకులన్న 3 గంటలు కరెంట్, 10 హెచ్‌పీ మోటార్ వ్యవసాయం చేస్తే రైతులు బాగుపడరు. 3 గంటల కరెంటుతో పొలాలన్నీ ఎండిపోవడం ఖాయం కరెంట్ మధ్యల పోవడంతో పారిన వరి నారంతా ఎండిపోయి పగుళ్లు పడతది. రైతులందరు కరెంట్ కోసం కాపు కాయల్సి వత్తది. మళ్లీ కాంగ్రెస్ పాలనలో ఎదురైన కరెంటు కష్టాలు గుర్తుకొస్తున్నాయి. రైతులందరూ ఒకేసారి ఆన్ చేయడంతో లోడ్ పడి మోటార్లు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయి. 3 గంటల కరెంట్ ఇస్తే వ్యవసాయాన్ని బంద్ చేసుకోవాల్సిన పరిస్థితి వత్తది. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చి వ్యవసాయాన్ని పండుగ చేత్తాంది. 3 హెచ్‌పీ 5 హెచ్‌పీ మోటార్లు మాత్రమే నడుస్తయి. 10 హెచ్‌పీ మోటర్లతో పంటల సాగు చేయడం కష్టం. కాంగ్రెస్ నాయకులు 3 గంటల కరెంట్ మాటలు వింటుంటే పాత కాలం కళ్లముందర కనబడ్తాంది.

**- కాంబ్లె నాగోరావు, లింగా, భైంసా**

# ఎవుసాన్ని అడ్డుకుంటున్నరు

**● ఆ నాయకులకు ఎవుసం గురించే తెల్వది ● ఆ పార్టీ తీరుపై రైతుల ఆగ్రహం**

అభివృద్ధి చెందుతున్న వ్యవసాయాన్ని అడ్డుకునేలా కాంగ్రెస్ నాయకుల ప్రకటనలున్నాయి. రైతుల భూములకు భద్రత కల్పించిన ధరణిని ఎత్తివేస్తామని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఆన్‌లైన్‌లో భూములు కనిపిస్తుండడంతో కార్యాలయాల చుట్టూ తిరగకుండానే అన్ని పథకాలు అందుతున్నాయి. రైతులకు మేలు చేసే ధరణి ఎత్తివేసి రైతులను వీధిన పడేస్తారా? 3 గంటల కరెంట్‌తో వ్యవసాయం చేయడం సాధ్యమయ్యేపనేనా. 24 గంటల కరెంట్ ఇచ్చి సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తే కాంగ్రెస్ నాయకులు మాత్రం వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలు అంటూ ప్రకటనలు చేస్తున్నారు. రైతులు వ్యవసాయం చేయకుండా కాంగ్రెస్ అడ్డుకునేలా ప్రవర్తిస్తున్నది.. అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ❖ 10 హెచ్‌పీ మోటర్లంటే సాధ్యం కాని పని..



భైంసాటౌన్, నవంబర్ 28 : 10 హెచ్‌పీ మోటర్లంటే రైతులకు సాధ్యం కాని పని. ఇప్పుడు ఇస్తున్న 24 గంటల కరెంటుతోటి 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు సాలు. 3 గంటలు లేదా 5 గంటలు కరెంటు ఇచ్చి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటే బోర్లలో నీళ్లుంటయా.., సాగునీటి విషయంలో గతంలో రైతులు పడ్డ ఇబ్బందులు ఇప్పుడు లేవు. 24 గంటల కరెంటు ఉండడం వల్ల రైతులు పొలాల కాడికి వచ్చి మోటర్ ఆన్ చేసి పోతున్నరు. పొలానికి సరిపడా నీళ్లు పారినంక ఆటోమెటిక్ సిస్టమ్ ద్వారా బోర్లు ఆఫ్ అవుతున్నాయి. 3 గంటల కరెంట్ ఇస్తే రైతులకు నష్టం జరుగుతుంది.

**- వెంకటేశ్, రైతు, ఇలేగాం**

### ❖ రైతులు ఎదిగింది కేసీఆర్‌తోనే..



కుభీర్, నవంబర్ 28 : తొమ్మిదేండ్లలో రైతులకు కల్పించిన అనేక పథకాలతో కర్షకులు ఎదిగింది కేసీఆర్ పుణ్యంతోనే. దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఇలాంటి పథకాలు రైతులకు కల్పించినట్లు చూపిస్తే ముక్కు నేలకు రాస్తం. కాంగ్రెస్, బీజేపీలను ఎవరూ నమ్మరు. మూడు గంటల కరెంటు రేవంతు ఎవరికి ఇస్తావ్. గుంట భూమి కూడా పారది. ఎన్నో ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంటు ఇవ్వకపోగా, నేడు ఆ పార్టీ నేత రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని, బోర్లకు 10 హెచ్‌పీ మోటర్లు అమర్చాలని చెప్పడం ఆయన అవివేకానికి నిదర్శనం.

**- దొంతుల లింగన్న, కుభీర్**

### ❖ అరెకరం కూడా పారది..



భైంసాటౌన్, నవంబర్ 28 : 3 గంటల కరెంట్ ఇస్తే అరెకరం పంట కూడా పారది. 10 హెచ్‌పీ మోటరు పెట్టుడు కుదురది. ఇప్పుడున్న ప్రభుత్వం ఇచ్చే 24 గంటల కరెంట్ మంచిగనే ఉన్నది కాదా. ఇబ్బందులు లేకుండా పంటలు సాగు చేసుకుంటున్నం. ఎప్పుడుపడితే అప్పుడు రైతులు నీరు పెట్టుకుంటున్నరు. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంటు చాలనడం అర్థరహితం. కరెంటు లేక చేనుకాడ రైతులు కాపలా ఉన్న రోజులు, కరెంట్ షాక్ కొట్టి, పాము గుట్టి చాలా మంది చనిపోయిన్రు. ఆ రోజులు ఇంకా గుర్తున్నయ్. అలాంటి రోజులు మళ్లా రావద్దు. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు 3 గంటల కరెంట్ ఇస్తే రైతులు ఆగమైతరు.

**- ఆనంద్ రావు పటేల్, కోతుల్‌గాం**

### ❖ ఎసొంటి కరెంటు సమస్యల్లేవ్..



లోకేశ్వరం, నవంబర్ 28 : సీఎం కేసీఆర్ పాలనలో ఎసొంటి కరెంటు సమస్యల్లేవు. కరెంటు కష్టాలు తీరాయి. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చిన్రు. పంటలు చక్కగా పండుతున్నయ్. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వమే కొంటున్నది. గిసొంటి సమయంల రైతులకు 24 గంటల కరెంటెందుకు, 10 హెచ్‌పీ మోటర్లు వాడ్తె సరిపోతదని మాట్లాడుతున్రు. అది ఎట్ల సాధ్యమైతది. మళ్లీ కష్టాలు తపయ్. మూడు గంటల కరెంటుతో పంటలు ఎండిపోతయ్. నష్టాలు వచ్చి రైతులు, మళ్లా ఆత్మహత్యలు చేసుకోవడమే. మళ్లీ మా ఓటు కారు గుర్తుకే.

**- బక్కురి దేవన్న, లోకేశ్వరం**

### ❖ ధరణితోనే భూములకు రక్షణ..



లోకేశ్వరం, నవంబర్ 28 : ధరణి ఉండబట్టే రైతుల భూములు పక్కాగా ఉన్నయ్. పాత వ్యవస్థను తీసుకరావడమంటే మళ్లా పట్వారీ వ్యవస్థను స్వాగతించడమే. ఒక రైతు భూమి మరో రైతు పేరిట ఎక్కించి కొట్లాటలు పెట్టడమే. గదే జరిగితే అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరుగుడూ అయితది. పైసలు గుజుతరు. పనికానియ్యరు. తిప్పుకుంటరు. మొత్తం అస్తవ్యస్తం జేత్తరు. రైతుల ఆత్మహత్యలు జరుగుతయ్. కాంగ్రెస్ హయాంలో రైతుల మధ్య గొడవలు ఉండేవి. ఆ రోజులు మళ్లా రాకూడదు. మళ్లీ కేసీఆర్ రావాలి. అందరూ మంచిగుంటరు.

**- గుండోజీ గోవర్ధన్, రైతు, లోకేశ్వరం**

### ❖ కేసీఆర్‌తోనే రైతు సంక్షేమం..



లోకేశ్వరం, నవంబర్ 28 : ఇప్పుడు అందుతున్న 24 గంటల కరెంటుతోనిరైతులు ఉత్సాహంగా ఎవుసం జేసుకుంటున్నరు. బంగారు పంటలు పండిత్తున్నరు. గిప్పుడు గీ కాంగ్రెసోళ్లు రైతులకు 24 గంటల కరెంటు అవసరం లేదని, 10 హెచ్‌పీ మోటర్లు పెడితే సరిపోతదని మాట్లాడుతున్నరు. గదే జరిగితే రాత్రీపగలనే తేడా లేకుండా రైతులు పొలాల పొంట తిరుగుడైతది. ఆ కరెంటు రైతు పొలాలకు ఒక్క మడికి కూడా సరిపోతుందా. వ్యవసాయం తెలియని వాళ్లు మాట్లాడితే ఇలాగే ఉంటది. కేసీఆర్ వచ్చాకే రైతు రాజైండు. వ్యవసాయం దండగ నుంచి పండగ చేశారు.

**- చిన్న గంగన్న, లోకేశ్వరం**

### ❖ కౌలు చట్టంతో ఇబ్బందులే..



కుంటాల, నవంబర్ 28 : కాంగ్రెసోళ్లు చెప్పినట్లు ధరణినితీసేత్తె రైతులు అనేక రకాలుగా ఇబ్బందులుపడ్తరు. అసలు ఇప్పుడు ఉన్న ధరణికి ఏమైంది. ఎందుకు తీసేత్తమంటున్రు. ఈ కాంగ్రెసోళ్లకు ఎప్పుడూ రైతులతోటే రాజకీయం జేత్తరు. నష్టాలపాల్జేత్తరు. గిప్పుడున్న ధరణితోటి భూముల రికార్డులు భద్రంగున్నయ్. మీ సేవలో ఎక్కడైనా పహనీలు తీసుకోవచ్చు. కౌలు రైతుల ఒప్పంద చట్టంతో భూ సమస్యలు తలెత్తడమే కాకుండా కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తది. కౌలు చట్టాన్ని రైతులలెవరూ హర్షించడం లేదు. కాంగ్రెస్ పక్కా రైతు వ్యతిరేకే.

**- మేసినేని సతీశ్, కుంటాల**